


నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక


# తెలంగాణ జిల్లాలు


సోమవారం 23, అక్టోబర్ 2023 | పేజీలు: 04


# పూలసింగిడి..

## అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురం

- సద్దుల బతుకమ్మ ఉత్సవాలలో మంత్రి ఎర్రబెల్లి
- బతుకమ్మను ఎత్తుకుని, మహిళలతో కలిసి ఆడిపాడిన దయన్న

2 లో..





## చిత్తు.. చిత్తుల బొమ్మ..

- అట్టహాసంగా సద్దుల బతుకమ్మ
- ఒక్కేసి పువ్వేసి చందమామా.. ఒక్క జామాయే చందమామ..
- చిత్తు, చిత్తుల బొమ్మా.. శివునీ ముద్దుల గుమ్మా..
- బతుకమ్మ పాటలతో మార్మోగిన పట్టణం

తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 22:

ఒక్కేసి పువ్వేసి చందమామా.. ఒక్క జామాయే చందమామ.. చిత్తు, చిత్తుల మిగతా 2లో..



## అచ్చంపేటలో సీఎం కేసీఆర్ బహిరంగ స్థలం పరిశీలన

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

2

## వైద్యం వికటించి ఆదివాసీ యువకుడి మృతి?

- అచ్చంపేట ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమం
- గమనించిన వైద్యుడు.. ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు
- నా భర్త మృతికి డాక్టర్ తారసింగే కారణం: మృతుడి భార్య ఆరోపణ
- న్యాయం చేయాలంటూ ఆస్పత్రి ఎదుట మృతదేహంతో ధర్నా, నిరసన



ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 22:

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న వ్యక్తి పరిస్థితి విషమం కావడంతో ఉడుతనూరి మల్లేష్ ( 25 ) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, ఆదివాసి గిరిజన నాయకులు మృతదేహంతో ఆది వారం లింగాల రోడ్డుపై మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్

సోమవారం 23, అక్టోబర్, 2023

# పూల సింగిడి..

**పాలకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 22:**

**సద్దుల బతుకమ్మ** పండుగ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఉమ్మడి వరంగల్ జిల్లా, పాలకుర్తి నియోజకవర్గంలో పలు చోట్ల ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజల్లో జోష్ నింపారు. బతుకమ్మ ను ఎత్తుకున్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.





జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం చెన్నూరు, పాలకుర్తి, దర్దేపల్లి, మల్లంపల్లి, వావిలాల, రేగుల, అవుతపురం, నాంచారి మదూరు, తొర్రూరు, అమ్మపురం, గుర్తూరు, అన్నారం, పర్వతగిరి లో మహిళలతో కలిసి మంత్రి బతుకమ్మను ఎత్తుకున్నారు. అనంతరం ఆయా చోట్ల మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కోలాటం కూడా ఆడారు. మహిళల్లో పండుగ ఉత్సాహాన్ని నింపుతూ వారితో మమేకమై మంత్రి ఎర్రబెల్లి బతుకమ్మ ఆడటం తో అందరిలోనూ ఆనందో త్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా మంత్రి, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా ఆడ బిడ్డలకు సద్దుల బతుకమ్మ, దసరా – విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం ఈ బతుకమ్మ పండుగ అన్నారు. ప్రకృతిలో లో లభించే తీరొక్క పూలను సేకరించి వాటిని అందంగా వలయా కృతిలో పేర్చి అమ్మవారు ఆ పార్వతీదేవికి ప్రతిరూపమైన గౌరమ్మను ప్రతిష్టించి కొలిచే అద్భుతమైన పండుగ ఈ బతుకమ్మ అన్నారు. ప్రపంచంలోనే ఆడ బిడ్డలు పువ్వులను పూజించే సంస్కృతి మన రాష్ట్రంలోనే వుంది. తెలంగాణ ఆడ బిడ్డల ఆత్మ గౌరవం ఈ బతుకమ్మ పండుగ. కల్వకుంట్ల కవిత గారి ద్వారానే బతుకమ్మ పండుగకు ప్రపంచ ఖ్యాతి లభించింది అన్నారు. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి గా నిలిచింది బతుకమ్మ పండుగ. అందుకే సీఎం కేసీఆర్ గారు బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా నిర్ణయించి నిర్వహిస్తున్నారన్నారు. సీఎం కేసీఅర్ గారు ఆడ బిడ్డలకు పండుగ కానుక గా బతుకమ్మ చీరలు ఇచ్చారు. బంధుమిత్రులతో ఆనందంగా జరుపుకునే పండుగలు సద్దుల బతుకమ్మ, దసరా పండుగలు అని మంత్రి ఎర్రబెల్లి వివరించారు. అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను. మరోసారి ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు! అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు అన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



# చిత్తు.. చిత్తుల బొమ్మ..

(మొదటి పేజీ తరువాయి..)

బొమ్మా.. శివునీ ముద్దుల గుమ్మా..లాంటి బతుకమ్మ పాటలతో, తొర్రూర్ పట్టణం మారు మోగుతోంది. ఎనిమిది రోజులుగా సాగుతున్న వేడుకలు చివరి దశకు చేరాయి..తీరొక్క పూల తో తీర్చిదిద్దిన బతుకమ్మలు ప్రజలకు కనువిం దు చేయనున్నాయి.. కోలాటాలు, చప్పట్లతో మారుమోగనుంది. పెద్ద చెరువు పూలసంద్రంగా మారనున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పెద్ద చెరువు ప్రాంగణం సిద్ధమైంది. పట్టణంలోని చిన్నారులు, యువతులు, మహిళలు ఆటాపా టలతో బతుకమ్మ ఆడుకోవడానికి వీలుగా పెద్ద చెరువు వద్ద పురపాలక సంఘం ఆధ్వర్యంలో అధికారులు ముస్తాబు చేశారు. ఆటాపాటా ము గిశాక నిమజ్జనం చేయడానికి ఏర్పాట్లుచేశారు.



### తరాల వారధిగా...

మహిళలంతా సంబురంగా ఆడిపాడుతూ జరుపుకొనే పండగ బతుకమ్మ. ఈ పర్వం ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. బంధాలు, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా పూల పండగను ఘనంగా జరుపుకొంటున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వేడుకలు మారుతు న్నాయి. బతుకమ్మ తయారీ దగ్గరి నుంచి పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కొంత వరకు నాటి పరిస్థితులకు భిన్నంగా జరుగుతు న్నాయి. డీజే పాటలు కోలాట బృందాలు కొలహాలం నడుమ బతుకమ్మ ఆడినారు..

కనిపించని గునుగు పూలు... గతంలో ఔషధ గుణాలున్న పూలతో బతుకమ్మను తయారు చేసి.. గుమ్మడి పువ్వులోని గౌరమ్మతోపాటు పసుపు గౌరమ్మను ఉంచి పూజలు చేస్తూ సంబురంగా ఆడిపాడేవారు. వ్యవసాయ బావుల వద్ద లభించే తంగేడు, గునుగు, చామంతి, మందారం, గన్నేరు పూలు, గులాబీ, బంతి పూలతో అందంగా పేర్చేవారు. ప్రస్తుతం తంగేడు పూలను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. గునుగు పూలు అసలే దొరకడం లేదు. నేడు కొంతంగా వరకు లభించే పూలకు రంగులద్దీ, పూలను జతచేసి అందంగా బతుకమ్మలను పేర్చి ఆడి పాడు తున్నారు. కనుమరుగైన కష్టసుఖాల పాటలు... ఆచారాలు, సంప్రదాయాలు, పద్ధతులు తెలిపే లా, ఆడబిడ్డల కష్ట సుఖాలను పంచుకునేలా బతుకమ్మ పాటలుండేవి. వాటిని పాడుతూ.. సాంత్వన పొందేవారు. ఆ పాటల్లో పురాణ, ఇతిహాస కథలు మొదలుకుని తెలంగాణ వీరుల కథలు, జానపద ఇతివృత్తాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా బతుకమ్మ పాటల్లో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది.

# వైద్యం వికటించి ఆదివాసీ యువకుడు మృతి?

(మొదటి పేజీ తరువాయి..)

బైఠాయించి ఆస్పత్రి ముందు ఆందోళన చేశారు. ఈ సంఘటనకు సంబంధించి వివరా ల్లోకి వెళితే.. మృతుడి భార్య ఉడతనూరి ఎల్ల మ్మ, కుటుంబ సభ్యులు, ఆదివాసి నాయకులు మాట్లాడుతూ.. ఆదివారం ఉదయం లింగాల మండలం కొత్తకుంటపల్లి గ్రామం నుండి ఉడతనూరి మల్లేష్ అతని భార్య ఇద్దరు కలిసి మల్లేష్ కు కాస్త అనారోగ్య పరిస్థితి ఉండడంతో అచ్చంపేట పట్టణంలోని పట్టణంలోని డిబిఎం ఆస్పత్రిలో డాక్టర్ తార సింగ్ వద్ద చూయిం చగా.. అతనికి జ్వరం ఉందని, ట్రీట్మెంట్ తీసు కోవాలి సూచించడంతో అక్కడే రోజుల నుండి వైద్యం చేయించారని తెలిపారు. సుమారు 2గం టల పాటు ఆసుపత్రిలో వైద్యం అందుతుండ గానే అతని పరిస్థితి విషమంగా మారడంతో వెంటనే డాక్టర్ తారా సింగ్ అంబులెన్స్ ను పిలి పించి హుటాహుటిన పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాడని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఆస్పత్రి చేరుకున్న 30 నిమిషాల లోపే మల్లేష్ మృతి చెందాడని తెలిపారు. దీనికంతకి కారణం ప్రైవేట్ డాక్టర్ తారాసింగే నని మృతుడి భార్య రోదనతో తెలిపారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.

### చెంచు యువకుడు చావడానికి ముమ్మాటికి డాక్టర్ నిర్లక్ష్యమే..!

మల్లేష్ మృతికి ముమ్మాటికి డాక్టర్ తారా సింగ్ చేసిన వైద్యం వికటించి మల్లేష్ మృతి చెందాడని కుటుంబ సభ్యులు, ఆదివాసీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాసులు, నాయకులు, ముక్తకంఠంతో, మృతుడి భార్య ఎల్లమ్మ రోదిస్తూ తెలిపింది. బాధిత కుటుం బానికి న్యాయం చేయాలంటూ ఆసుపత్రి ముం దు గంట పాటు రోడ్డుపై ధర్నా, నిరసన కార్య క్రమం నిర్వహించారు. గతంలో కూడా అచ్చం పేట ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం వికటించి ఎంతోమంది విలువైన ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు కొక్కోలాలుగా ఉన్నాయని చెంచు నాయకులు ఆరోపిస్తూ మండపడ్డారు. ఎంత మంది అమాయకుల ప్రాణాలు ఇలా తీస్తారు డాక్టర్ తారా సింగ్ ను తక్షణమే అరెస్టు చేయాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేసే వరకు ఆందోళన చేస్తామని వారు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న అచ్చంపేట ఎస్సై గోవర్ధన్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని.. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నం దున ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా ఎక్కడ ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు చేయవద్దని అలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. ఆందోళన చేపడుతున్న కుటుం బ సభ్యులను తెలియపరచడంతో ధర్నా విరమ ణ చేసుకున్నారు. అనంతరం మృతుడిని కు టుంబ సభ్యులు ఆసుపత్రి మెట్లపై ఉంచి నిరసన వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయంపై అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి విధుల్లో ఉన్న డాక్టర్ శంకర్ ను అడుగాగ ఉడుతనూరి మల్లేష్ ఆసుపత్రికి మధ్యాహ్నం 1: 52 నిమిషాలకు తీసుకొచ్చారని తెలిపాడు. అప్పటికి ఆయన పరిస్థితి పూర్తిగా విషమంగా ఉందని పల్స్ పూర్తిగా తగ్గిపోయిం దని, చికిత్స అందిస్తుండగానే అరగంటలో పు మృతి చెందాడని తెలిపారు.

### డాక్టర్ తారా సింగ్ వివరణ..

ఈ సంఘటనపై వైద్యం అందించిన డాక్టర్ తారా సింగ్ ను ఫోన్ ద్వారా వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ.. మృతుడికి ఊపిరితిత్తుల లో వాటర్ బాగా పేరిపోయిందని, ఉదయం ఆసుపత్రికి తీసుకువచ్చిన క్రమంలో పూర్తిగా నీరసంగా లేకుండా ఉండదని, ఇద్దరు వ్యక్తులు చేతులపై పట్టుకొని వచ్చారని... ప్రాథమిక వైద్యం అందించి పరిస్థితి విషమంగా ఉంది మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి తీసుకెళ్లాలని సూచించినప్పటికీ వారు అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారని, డాక్టర్ గా చేసిన సూచనలు వారు నిర్లక్ష్యం చేయడం వలన మృతి చెందాడని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మరణిస్తే నేనెట్లా బాధ్యుడిని అవుతానని ఆయనన్నారు.

## అచ్చంపేటలో సీఎం కేసీఆర్
# బహిరంగ సభ స్థలం పరిశీలన

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)–చారకొండ వెంకటేష్ అక్టోబర్ 22:**

ఈనెల 26న అచ్చంపేట పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరగబోయే భారీ బహిరంగ సభకు సీఎం కేసీఆర్ రానున్న సందర్భంగా ప్రభుత్వ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సభస్థలిని పరిశీలిస్తున్నారు. అదే విధంగా అచ్చంపేట నియోజక వర్గం నుండి అన్ని మండలాల ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, యువకులు, మహిళలు అధిక సంఖ్య లో తరలిరా వాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరు గ్యారెంటీ పథకాలకు

# మేము గ్యారెంటీ

### కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలో విస్తృత పర్యటన







**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్, అక్టోబర్ 22:**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మేనిఫెస్టోలో తలపెట్టిన 6 గ్యారెంటీస్ క్యాంప్ పథకాలను నెరవేర్చకుంటే దానికి పూర్తి బాధ్యత మాదినని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాతపూర్వకంగా ప్రజలకు ఇల్లు ఇల్లు తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని ఆదివారం

రాజకీయ నాయకులు ప్రతి గడప గడప తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్నారు. వాగ్దానాలతో విసిగిపోయిన ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కొత్త పద్ధతులో ఎన్నికల ముందు చేసిన వాగ్దానం గ్యారంటీ కార్డు రూపంలో రాతపూర్వకంగా సంతకం చేసి తర్వాత చేయకుంటే అధిష్టానం ఫోన్ నెంబర్ అందులో ఉందన్నారు. ఈ పథకాల విషయంలో మీరు ఫోన్ చేసి నిలదీయొచ్చని, హామీలు నెరవేరే వరకు కడప కడప తిరుగుచూ ఓటర్స్ మెంబర్స్ తీసుకొని మళ్లీ వారికి పార్టీ నెంబర్ ఫోన్ నెంబర్స్ ఇచ్చి, మేము రాసిచ్చిన గ్యారెంటీ కార్డులో ఉన్న పథకాలన్నీ నెరవేర్చకుంటే మమ్ములను నిలదీసి అడుగుచ్చన్నారు. గత పది సంవత్సరాల నుండి టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసింది ఏం లేదని వారు విమర్శించారు. టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్ కు మారారన్నారు. బిఆర్ఎస్ ముఖ్య నాయకులు లక్షల ఆస్తులలో ఉన్నవారు కోట్ల ఆస్తులకెల్లారని వారు మాత్రమే బాగా బలిసిపోయారని ఆరోపించారు. ప్రజలకు చేసింది ఏందని, కులం కుశంగా ఓటర్ల దగ్గరికి వెళ్లి ప్రజలకు వివరించి చెప్పారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఈ ప్రాంతీయుడు అందరికీ సుపరిచితుడు చిక్కుడు వంశీకృష్ణ గెలిపించాలని ప్రతి ఒక్కరినీ కోరారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ నెంబర్ అబ్దుల్ రహీం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా నాయకుడు సంబు వెంకటరమణ, సీనియర్ నాయకులు గంగాజి, రెహమాన్, శివాజీ, గ్రామ అధ్యక్షుడు తుల్జా నాయక్, లోకనాథంలు లోని ఐదుగురుగా జట్లుగా విడిపోయి గడపగడపకు కాంగ్రెస్ వాగ్దానాలను వివరిస్తూ తెలిపారు.



## పాన్‌గల్‌లో బీఆర్ఎస్

# ముఖ్య కార్యకర్తల సమావేశం

◆ హాజరైన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 22:**

కొల్లాపూర్ నియోజక వర్గం లోని పాన్‌గల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగాఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ప్రధానమైన మెయిన్ రోడ్ పూర్తి చేశామని, గత నాయకులు 20 సంవత్సరాలో ఇలాంటి అభివృద్ధి చేయలేకపోయారని దర్శించాడు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే నియోజకవర్గంలో పాటు అన్ని గ్రామాలు అభివృద్ధిలో ముందుందన్నారు. గడిచిన మూడు సంవత్సరాలలో పూర్తి చేశామని అన్నారు. గతంలో ఉన్న సన్యాసులకు పాన్ గల్ మండలనికి రామన్న గట్టు రిజర్వాయర్ మంజూరు చేయించి మండలానికి సాగునీరు అందించే ఆలోచన కూడా లేదన్నారు. మనం ప్రతి ఒక్కరికి కులమత బేధాలు లేకుండా ఈ వర్గం ఆ వర్గం అనే తేడా లేకుండా ప్రతి ఒక్క నిరుపేదలకు కళ్యాణ లక్ష్మి, సిఎంఆర్ చెక్కులు అందించామన్నారు. ప్రతి ఒక్క కుటుంబాన్ని కలిసి మన బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని వివరించాలని కార్యకర్తలకు సూచించారు. పాన్ గల్ మండల కేంద్రంలో చిట్టచివరి గ్రామమైన మల్లాయిపల్లి గ్రామం కూడా అభివృద్ధిలో ముందు ఉంచామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి ప్రతి ఒక్కరికి వివరించాలని తెలిపారు. మీ అందరి సహకారంతో కొల్లాపూర్ కోటపై గులాబీ జెండా ఎగరవేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా మాతకు ప్రత్యేక పూజలు

**ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రతినిధి,(నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్, అక్టోబర్ 22:**

నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో ఆదివారం దుర్గాష్టమి రోజున దుర్గాదేవిని మహిషాసుర మర్దిని దేవిగా అలంకరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారు. గ్రామంలోని వేణుగోపాల స్వామి దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మహిషాసుర మర్దిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజాదాతలు జూలూరీ సత్యనారాయణ పద్మజ, గిరిజన సహకార సంస్థ సేల్స్ మెన్ సంధ్య రాణి ప్రసాదంలు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా విగ్రహ దాతలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంబు వెంకటరమణ, శోభ, కందికొండ శంకర్, ఆలయ చైర్మన్ సురేష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రమేష్, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న అమ్రాబాద్ జడ్పిటిసి అనురాధ

**అమ్రాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 22:**

అమ్రాబాద్ మండలం లోని తెలుగుపల్లి గ్రామంలో ప్రతిష్టించిన దుర్గాభవాని అమ్మవారిని దర్శించుకున్న సిబీఎం ట్రస్ట్ చైర్ పర్సన్ అమ్రాబాద్ మండల జెడ్పిటిసి డాక్టర్ అనురాధ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో మండల శ్రీనివాసులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దసరా ఉత్సవాలు రావణా వధ వేడుకలు

# విజయవంతం చేయాలి

◆ అన్నారం రోడ్‌లో నిర్వహించే వేడుకలకు భారీగా తరలిరావాలి

◆ ఉత్సవ్ కల్చరల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు..



**తొర్రూర్,నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 22:**

పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డు శక్తి స్థల్ వద్ద 23న సాయంత్రం 6 గంటలకు నిర్వహించే రావణాసుర వధ వేడుకలను విజయవంతం చేయడానికి తొర్రూర్ పట్టణ కేంద్రంతో పాటు, వివిధ మండలాలు, గ్రామాలకు చెందిన అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని ఉత్సవ్ కల్చరల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పొనుగోటిసోమేశ్వరరావు కోరారు.అన్నారం రోడ్‌లోని శక్తి స్థల్ వద్ద వేడుకలు నిర్వహించే ప్రదేశాన్ని తొర్రూర్ మున్సిపాల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, బీఆర్ఎస్ తొర్రూర్ మండల ఎన్నికల ఇంచార్జ్ గుడిపూడి మధుకర్ రావు తొర్రూర్ డి.ఎస్.పి వెంకటేశ్వరబాబు, మున్సిపల్ కమిషనర్ సరస్వతి, సీఐ సత్యనారాయణ, ఎస్సై జగదీష్, మున్సిపల్ వైస్ చైర్మన్ జి.సురేందర్ రెడ్డి తోపాటు పలువురు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఉత్సవ్ కల్చరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధులు ఏర్పాట్లను పరిశీలించారు. డీఎస్పీ వెంకటేశ్వర బాబు మాట్లాడుతూ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఏర్పాట్ల కోసం పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సోమేశ్వర్ రావు మాట్లాడుతూ.. గత 20 ఏళ్లుగా తొర్రూర్ పట్టణ కేంద్రంలో భారతీయ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించే విధంగా రావణాసుర వద వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.జబర్దస్త్ కళాకారులతో సంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, విద్యార్థులతో క్లాసికల్ డాన్స్, మిమిక్రీ, డాన్స్ ప్రదర్శనలు, నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరవుతున్నందున అన్ని వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మాజీ సర్పంచ్ ధరావత్ రాజేష్ నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్యామకురి ఐలయ్య, నాయకులు ఎన్నమనేని శ్రీనివాసరావు, బిజ్జాల అనిల్, దొంగరి శంకర్, కుర్ర శ్రీనివాస్, కర్నే నాగరాజు, ధరావత్ జై సింగ్,జలగం శ్రీనివాస్, చకిలేల మణిరాజ్,తూనం శ్రావణ్, ప్రొద్దుటూరు గౌరీ శంకర్, భూసాని ఉప్పలయ్య,నడిగడ్డ శ్రీనివాస్, చలవాది సత్యనారాయణ, శీలం లింగన్న, చాంద్ పాషా, దేవన్న తదితరులున్నారు.